

ప్రజా రిపబ్లిక్

ప్రతి అక్షరం ప్రజల కోసం

RNI No:/2023/87888

ఎడిటర్: నాగేంద్ర సంపుటి : 01 । సంచిక : 252 । హైదరాబాద్ 16-12 - 2024 పేజీలు : 4 । వెల రూ.6/-



# అమరజీవి త్యాగం... మరువలేనిది

## ఏపీలోనూ శ్రీ పొట్టి శ్రీరాములు యూనివర్సిటీ

విజయవాడ: ఏపీలో త్వరలోనే పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీని నెలకొల్పబోతున్నామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. తెలుగు వారంతా గర్వంగా చెప్పుకునే రోజు ఈరోజు అని చెప్పారు.



### కుటుంబ పాలనలో

# రాజ్యాంగ దుర్వినియోగం

నెహ్రూ నుంచి నాలుగో తరం వరకూ అదేతీరు
ఎమర్జెన్సీతో ఇందిర హక్కులనూ ఉల్లంఘించారు
కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగం రక్తం రుచి మరిగింది
బీజేపీ తెచ్చిన సవరణలన్నీ మంచి కోసమే
రాజ్యాంగంపై లోక్‌సభ చర్చలో ప్రధాని మోదీ

న్యూఢిల్లీ, డిసెంబరు 14: దేశాన్ని 55 ఏళ్లు పాలించిన నెహ్రూ-గాంధీ కుటుంబమే రాజ్యాంగాన్ని అత్యధికంగా దుర్వినియోగం చేసిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు.

తొలి ప్రధాని నెహ్రూ స్వయంగా రాజ్యాంగ దుర్వినియోగానికి పాల్పడ్డారని, ఆయన బాటలోనే తనయ ఇందిరాగాంధీ నడిచిందని వ్యాఖ్యానించారు. వివరాలు 2లో

## వారి ఖాతాల్లో ప్రతి నెలా రూ.1.75 లక్షలు పడుతున్నాయి: బుద్ధా వెంకన్న

-అసెంబ్లీకి వెళ్లని వైసీపీ ఎమ్మెల్యేలు రాజీనామా చేయాలన్న బుద్ధా వెంకన్న



సభకు వెళ్లకుండా జగన్ వారిని అడ్డుకుంటున్నారని ఆరోపణజగన్ వైఖరి నచ్చక అనేకమంది బయటికి వస్తున్నారని వెల్లడిఅసెంబ్లీ సమావేశాలకు హాజరుకాని వైసీపీ ఎమ్మెల్యేలు రాజీనామా చేయాలని టీడీపీ సీనియర్ నేత బుద్ధా వెంకన్న డిమాండ్ చేశారు. శాసనసభకు రాని వారికి ఎమ్మెల్యేలుగా కొనసాగే అర్హత లేదని స్పష్టం చేశారు. తమ సమస్యలు పరిష్కరిస్తారనే ప్రజలు వారిని గెలిపించారు... ఎమ్మెల్యే వేతనం కింద ప్రతి నెలా రూ. 1.75 లక్షలు వారి ఖాతాలో పడుతున్నాయని బుద్ధా వెంకన్న పేర్కొన్నారు. పార్టీ ఎమ్మెల్యేలను సభకు వెళ్లకుండా జగన్ అడ్డుకుంటున్నారని ఆరోపించారు.

నియోజకవర్గ ప్రజలు వైసీపీ ఎమ్మెల్యేలను నిలదీయాలని పిలుపునిచ్చారు. జగన్ వైఖరి నచ్చక అనేకమంది పార్టీ నుంచి బయటికి వచ్చేస్తున్నారని వెల్లడించారు. గతంలో చంద్రబాబు ఓడిపోయినప్పటికీ ప్రజల పక్షానే నిలబడ్డారు... మీలాగా పారిపోలేదు అంటూ జగన్ పై విమర్శలు చేశారు.

# ఆ స్ఫూర్తితోనే ఏపీ లో పాలన



### విజన్ 2047 రూపకల్పన చేశాం

### ఈ రాష్ట్రం, ఈ పదవీ వచ్చింది

### పొట్టి శ్రీరాములు త్యాగం వల్లే :పవన్ కల్యాణ్

విజయవాడ : ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం పొట్టి శ్రీరాములు 53 రోజులు ఆమరణ దీక్ష చేసి ప్రాణాలు విడిచారని, కేవలం సమాజం కోసం, రాష్ట్రం కోసం, దేశం కోసం బతికిన వ్యక్తి పొట్టి శ్రీరాములు అని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కొనియాడారు.



### 39 మందితో ఫడ్నవీస్

# మంత్రివర్గ విస్తరణ

నాగపూర్ : మహారాష్ట్రలో తొలిసారిగా దేవేంద్ర ఫడ్నవీస్ మంత్రివర్గ విస్తరణ జరిగింది. ఇందులో రాష్ట్ర బీజేపీ చీఫ్ చంద్రశేఖర్ బవాన్‌కులే సహా మొత్తం 39 మంది మహాయుత నాయకులు మంత్రులుగా ప్రమాణం చేయించారు..

నాగ్‌పూర్‌లోని రాజ్‌భవన్‌లో ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది. మొత్తం 39 మంది ఎమ్మెల్యేలతో గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ ప్రమాణం చేయించారు.

మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ తన మంత్రివర్గాన్ని విస్తరించారు. నాగ్‌పూర్ రాజ్‌భవన్‌లో కొత్త మంత్రులు ప్రమాణం చేశారు. 39 మందికి ఫడ్నవీస్ కేబినెట్‌లో చోటు దక్కింది. శాఖల కేటాయింపుపై కూడా స్పష్టత వచ్చింది. వివరాలు 2లో



# చంద్రబాబుకు సంపద సృష్టించే శక్తి లేదు

చంద్రబాబు పాలించిన ప్రతి సంవత్సరం కూడా రెవెన్యూ లోటేనని వెల్లడి
ఇప్పుడు విజన్-2047 పేరుతో మరో కట్టుకథ చెబుతున్నారంటూ ట్వీట్

చంద్రబాబు ముఖ్యమంత్రిగా పరిపాలించిన ప్రతి సంవత్సరం కూడా రాష్ట్రంలో రెవెన్యూ లోటు కనిపించిందని మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్ విమర్శించారు. ఆయన 14 ఏళ్ల పాలనా కాలంలో ఒక్క ఏడాదైనా మిగులు ఆదాయం కనిపించిందా? మరి ఇంకెక్కడ సంపద సృష్టి? అంటూ ధ్వజమెత్తారు.

చంద్రబాబుకు సంపద సృష్టించే శక్తి లేదని, సమగ్రమైన ఆర్థిక నియంత్రణ కూడా లేదని తెలిపారు. ఇప్పుడు విజన్-2047 డాక్యుమెంట్ ద్వారా ఏపీ ఆర్థిక వ్యవస్థను 2.4 ట్రిలియన్ డాలర్లు చేస్తానంటూ చంద్రబాబు కట్టుకథ చెబుతున్నాడని మండిపడ్డారు.



# జమిలీ ఎన్నికలపై పెమ్మసాని చంద్రశేఖర్ కీలక వ్యాఖ్యలు

గుంటూరు జిల్లా: జమిలీ ఎన్నికలపై కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఒకే దేశం ఒకే ఎన్నిక మంచిదేనని అన్నారు. దేశాభివృద్ధికి ఒకేసారి ఎన్నికలు ఉపయోగపడతాయని తెలిపారు. 2లో

## ఈ రాష్ట్రం, ఈ పదవీ వచ్చింది పొట్టి శ్రీరాములు త్యాగం వల్లే :పవన్ కళ్యాణ్

విజయవాడ : ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం పొట్టి శ్రీరాములు 53 రోజులు ఆమరణ దీక్ష చేసి ప్రాణాలు విడిచారని, కేవలం సమాజం కోసం, రాష్ట్రం కోసం, దేశం కోసం బతికిన వ్యక్తి పొట్టి శ్రీరాములు అని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కొనియాడారు.

అమరజీవి పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ దినం సందర్భంగా విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నేడు జరిగిన పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ దినం కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్ర బాబు తో కలిసి పాల్గొన్న ఆయన ముందుగా పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

అనంతరం మాట్లాడుతూ, రాష్ట్ర విభజన జరిగిన తరువాత పొట్టి శ్రీరాములు గొప్ప తనం అర్థమైందన్నారు. ఆయన విగ్రహం వెతకాలంటే ఆర్య వైశ్య సమాజంలోనే దొరికేదని.. ఆయన ఒక కులానికి కాదు%ొ% దేశం మొత్తం గర్వించే నాయకుడని వ్యాఖ్యానించారు.

ఆయన జీవీత గాథతో ప్రదర్శించిన డాక్యుమెంటరీ బాగుందని, హిస్టరీ బుక్‌లు చదవడం ద్వారా తాను ఎన్నో విషయాలు తెలుసుకున్నానని, తెలుగు వారి ఉనికి కోసం పొట్టి శ్రీరాములు ప్రాణ త్యాగం చేశారన్నారు.

భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటును ఆనాడు జాతీయ నాయకత్వం వ్యతిరేకించిందన్నారు.పొట్టి శ్రీరాములు మృతదేహాన్ని మోయడానికి నలుగురు రాకపోవడం కలచి వేసిందని, మనం తెలుగు వాళ్లం అని ఈరోజు గర్వంగా చెబుతున్నామంటే అది పొట్టి శ్రీరాములు త్యాగమే కారణమని అన్నారు.

ఈరోజు ఆత్మార్పణ దినం చాలా గొప్పగా చేయాలని సిఎం చంద్రబాబు సంకల్పించారని, సమయం తక్కువుగా ఉన్నందువల్ల ఇలా చేయాల్సి వచ్చిందని పవన్ అన్నారు. వచ్చే ఏడాది నుంచి తెలుగు వాళ్లంతా ఆత్మార్పణ దినం గొప్పగా చేయాలని పిలుపిచ్చారు.

కుటుంబం కన్నా సమాజం ముఖ్యం అనుకున్న వ్యక్తి పొట్టి శ్రీరాములు అని, ఆయన గొప్పతనం గురించి ముఖ్యమంత్రి చంద్రబాబు క్యాబినెట్ సహచరులకు చెప్పార్నారు. ఇంత గొప్ప గా చెప్పి, స్ఫూర్తి నింపిన చంద్రబాబుకు పవన్ కల్యాణ్ ధన్యవాదాలు తెలిపారు.తనకు ఈ పదవి వచ్చిందన్నా, తెలుగు వాళ్ల అన్నా.. పొట్టి శ్రీరాములు త్యాగమే కారణమని పవన్ అన్నారు.

మదరాసీలు కాదు%ొ% నేను తెలుగు వాడిని అని చాటి చెప్పిన మహనీయుడు ఎన్టీఆర్ అని, ఒక పార్టీ ని నడపటం చాలా కష్టం, పాలసీలు అమలు చేయడం కష్టమని.. చంద్రబాబు ఇలా పార్టీని నడిపి, ప్రజలకు చేరువ చేయడం గొప్ప విషయమని అన్నారు. 2047 విజన్ ద్వారా కుల మాతాలకు అతీతంగా అభివృద్ధి చెందుతారని అభిప్రాయం వ్యక్తం చేశారు. విజన్2047 ను విమర్శించే వాళ్లు..2020 విజన్ ను గుర్తు తెచ్చుకోండన్నారు. హైదరాబాదులో రాళ్లు, రప్పలు ఉన్న ప్రాంతాలు ఇప్పుడు ఎలా ఉన్నాయో చూడాలన్నారు. తప్పకుండా ఏపీ అన్ని విధాలా అభివృద్ధి చెందుతుందని. విజన్ 2047 ను ముందుకు తీసుకు వెళ్లేందుకు కంకణ బద్దులై ఉంటామని ఉప ముఖ్యమంత్రి స్పష్టం చేశారు

అనంతరం ఆయన మాట్లాడుతుండగా గట్టిగా మాట్లాడాలని అభిమానులు కోరారు. వర్ధంతి కదా.. అరిస్తే బాగోదు అంటూ పవన్ ఛలోక్తి విసిరారు.

మహనీయుల వర్ధంతి, జయంతిలు చేయాలని, భవిష్యత్తు తరాలకు వారి సేవలను తెలిసేలా చేయాలని అన్నారు. మనుషులకు మరుపు చాలా సహజమని, ఇటువంటి కార్యక్రమాలు ద్వారా మనం గుర్తు చేసుకుంటామని పవన్ అన్నారు.

ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం పొట్టి శ్రీరాములు 53 రోజులు ఆమరణ దీక్ష చేసి ప్రాణాలు విడిచారని, కేవలం సమాజం కోసం, రాష్ట్రం కోసం, దేశం కోసం బతికిన వ్యక్తి పొట్టి శ్రీరాములు అని పవన్ కల్యాణ్ కొనియాడారు. రాష్ట్ర విభజన జరిగిన తరువాత పొట్టి శ్రీరాములు గొప్ప తనం అర్థమైందన్నారు. ఆయన విగ్రహం వెతకాలంటే ఆర్య వైశ్య సమాజంలోనే దొరికేదని.. ఆయన ఒక కులానికి కాదు%ొ% దేశం మొత్తం గర్వించే నాయకుడని వ్యాఖ్యానించారు. ఆయన జివిత గాథతో ప్రదర్శించిన డాక్యుమెంటరీ బాగుందని, హిస్టరీ బుక్‌లు చదవడం ద్వారా తాను ఎన్నో విషయాలు తెలుసుకున్నానని, తెలుగు వారి ఉనికి కోసం పొట్టి శ్రీరాములు ప్రాణ త్యాగం చేశారన్నారు. భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటును ఆనాడు జాతీయ నాయకత్వం వ్యతిరేకించిందన్నారు.పొట్టి శ్రీరాములు మృతదేహాన్ని మోయడానికి నలుగురు రాకపోవడం కలచి వేసిందని, మనం తెలుగు వాళ్లం అని ఈరోజు గర్వంగా చెబుతున్నామంటే అది పొట్టి శ్రీరాములు త్యాగమే కారణమని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ఈరోజు ఆత్మార్పణ దినం చాలా గొప్పగా చేయాలని సిఎం చంద్రబాబు సంకల్పించారని, సమయం తక్కువుగా ఉన్నందువల్ల ఇలా చేయాల్సి వచ్చిందని పవన్ అన్నారు. వచ్చే ఏడాది నుంచి తెలుగు వాళ్లంతా ఆత్మార్పణ దినం గొప్పగా చేయాలని పిలుపిచ్చారు. కుటుంబం కన్నా సమాజం ముఖ్యం అనుకున్న వ్యక్తి పొట్టి శ్రీరాములు అని, ఆయన గొప్పతనం గురించి ముఖ్యమంత్రి చంద్రబాబు క్యాబినెట్ సహచరులకు చెప్పార్నారు. ఇంత గొప్ప గా చెప్పి, స్ఫూర్తి నింపిన చంద్రబాబుకు పవన్ కల్యాణ్ ధన్యవాదాలు తెలిపారు.తనకు ఈ పదవి వచ్చిందన్నా, తెలుగు వాళ్ల అన్నా.. పొట్టి శ్రీరాములు త్యాగమే కారణమని పవన్ కల్యాణ్ అన్నారు. మదరాసీలు కాదు%ొ% నేను తెలుగు వాడిని అని చాటి చెప్పిన మహనీయుడు ఎన్టీఆర్ అని, ఒక పార్టీ ని నడపటం చాలా కష్టం, పాలసీలు అమలు చేయడం కష్టమని.. చంద్రబాబు ఇలా పార్టీని నడిపి, ప్రజలకు చేరువ చేయడం గొప్ప విషయమని అన్నారు. 2047 విజన్ ద్వారా కుల మాతాలకు అతీతంగా అభివృద్ధి చెందుతారని అభిప్రాయం వ్యక్తం చేశారు. విజన్2047 ను విమర్శించే వాళు ..2020 విజన్ ను గుర్తు తెచ్చుకోండన్నారు. హైదరాబాదులో రాళ్లు, రప్పలు ఉన్న ప్రాంతాలు ఇప్పుడు ఎలా ఉన్నాయో చూడాలన్నారు. తప్పకుండా ఏపీ అన్ని విధాలా అభివృద్ధి చెందుతుందని. విజన్ 2047 ను ముందుకు తీసుకు వెళ్లేందుకు కంకణ బద్దులై ఉంటామని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.

విజయవాడ: ఏపీలో త్వరలోనే పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీని నెలకొల్పబోతున్నామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. తెలుగు వారంతా గర్వంగా చెప్పుకునే రోజు ఈరోజు అని చెప్పారు. ఇవాళ(ఆదివారం) ఉదయం 11 గంటలకు విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహిస్తున్న కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరయ్యారు. పొట్టి శ్రీరాములు 72వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించారు. ఉమ్మడి మద్రాసు నుంచి తెలుగు వారికి ప్రత్యేక రాష్ట్రం కోసం.. పొట్టి శ్రీరాములు సాగించిన మహత్తర పోరాటం మరువలేనిదని చంద్రబాబు అన్నారు. పొట్టి శ్రీరాములు త్యాగం వల్ల మనమంతా తెలుగు వాళ్లం అంటున్నామని అన్నారు.తెలుగు జాతి కోసం ఆలోచన చేసి ప్రాణత్యాగం ద్వారా సాధించిన వ్యక్తి పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. 58 రోజులు ఆమరణ దీక్ష చేసి ఆంధ్రప్రదేశ్ సాధించారని సీఎం చంద్రబాబు అన్నారు.

నేటి ఆమరణ దీక్షలు ఎలా ఉన్నాయో అందరూ చూస్తున్నారని అన్నారు. ఒక వ్యక్తి త్యాగం వల్ల భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఆవిర్భవించాయని చెప్పారు. తాను చనిపోయినా పరవాలేదు అని మన తెలుగు వారికోసం ప్రాణాలు అర్పించారని గుర్తుచేశారు. ఒక్కోసారి మంచి చేసినా ఎన్నో ఇబ్బందులు పడాలన్నారు. ఆయనకాడి మోయడానికి నలుగురు రాకపోవడం చాలా బాధాకరమని అన్నారు. కనీసం మద్దతు పలికేందుకు కూడా నాయకులు రాలేదని చెప్పారు. అయినా పొట్టి శ్రీరాములు తాను అనుకున్నది సాధించారని తెలిపారు.ప్రాణాలు కోల్పోవడం మాత్రం చాలా బాధాకరమని చెప్పారు. ఇవాళ సర్దార్ వల్లభాయ్ పటేల్ వర్ధంతి.. దేశం ఐక్యత కోసం పోరాటం చేశారని తెలిపారు.అలుపెరగని పోరాటంతో ఉక్కు మనిషిగా చరిత్రలో నిలిచి పోయారని సీఎం చంద్రబాబు అన్నారు.

చివరకు అదే నిజమైంది.

"మన తెలుగు జాతికి చాలా విచిత్రమైన పరిస్థితులు ఉన్నాయి. తెలుగుజాతి పలుమార్లు విడిపోయింది, కలిసింది.. అనేక ఇబ్బందులు పడ్డాం. 50 సంవత్సరాల పోరాటం, పొట్టి శ్రీరాములు ప్రాణ త్యాగం తర్వాత భాషా ప్రయుక్త రాష్ట్రం వచ్చింది. అల్లూరి సీతారామరాజు గిరిజనులను కలుపుకుని యుద్ధం చేశారు. ఆయన ఉంటే ఇబ్బంది అని ఆనాడు చంపించారు తెలుగు జాతికి ఒక రాష్ట్రం కావాలని 1913లో ఆంధ్ర మహాసభ పెట్టారు. తమిళులు రాష్ట్రం ఇచ్చేలోపే బ్రిటిష్ వాళ్లు స్వాతంత్ర్యం ఇస్తారని చెప్పేవాళ్లు. చివరకు అదే నిజమైంది... స్వాతంత్ర్యం వచ్చాకే .. తెలుగు రాష్ట్రం వచ్చింది. మన తెలుగువాళ్లు నాడు మన హక్కుల కోసం ఎన్నో ఉద్యమాలు చేశారు. అభివృద్ధి చేయడం, మళ్లీకొత్త రాజధానికి వెళ్లడం మన తెలుగు వాళ్లకు పరిపాటిగా మారింది. పొట్టి శ్రీరాములు కారణంగా ఎట్టకేలకు మన తెలుగు వాళ్లకు ఒక రాష్ట్రం ఆవిర్భవించింది. దీక్ష చేసే సమయంలో నెహ్రూ ఆ దీక్ష విరమించాలని టెలిగ్రామ్ పంపినా వెనక్కి తగ్గలేదు. కొన్ని ఉద్యమాలు చూస్తే చాలా విచిత్రంగా ఉంటాయి. పొట్టి శ్రీరాములు బలిదానం తర్వాత పదవులకు చాలా మంది రాజీనామా చేశారు.ఆనాటి ప్రధాని నెహ్రూ ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటుకు ఆమోదం తెలిపారు. ఏపీ రాజధాని విషయంలో ఒక్కొక్కరూ ఒక్కొ ప్రాంతం చెప్పారు.కర్నూలు రాజధానిగా, గుంటూరులో హైకోర్టు అని తాత్కాలిక ఒప్పందం చేశారు.1969లో తెలంగాణ కోసం రాష్ట్రంలో ఉద్యమం, జై ఆంధ్రా ఉద్యమం నడిచింది. తెలుగు వాళ్ల విగ్రహాలను ట్యాంక్ బండ్‌పై ఏర్పాటు చేసిన వ్యక్తి ఎన్టీఆర్" అని సీఎం చంద్రబాబు వెల్లడించారు.

"పొట్టి శ్రీరాములు యూనివర్శిటీని ఎన్టీఆర్ ఏర్పాటు చేశారు. నెల్లూరు జిల్లాకు పొట్టి శ్రీరాములు జిల్లాగా నేను నామకరణం చేశాను. ఆయన నడయాడిన నేలను అన్ని విధాలా అభివృద్ధి చేశాం. ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వం ఆ పనులను కూడా నిర్లక్ష్యం చేశారు. పొట్టి శ్రీరాములు యూనివర్శిటీ పేరును కూడా మార్చాలని చూశారు. నవ్యాంధ్ర రాష్ట్రం ఏర్పడిన తర్వాత పొట్టి శ్రీరాములు ఆత్మార్పణదినం గొప్పగా చేయాలని సంకల్పించాం. జాతి ప్రయోజనాల కోసం ప్రాణాలు వదిలిన మహనీయులను మనం స్మరించుకోవాలి. వారి త్యాగాలను భవిష్యత్తు తరాలు తెలుసుకుని ఆ సేవలను గుర్తు చేసుకోవాలి. తెలుగు జాతి అనేక సమస్యలు, ఇబ్బందులు ఎదుర్కొంది. ఆనాడు ప్రపంచంలో నెంబర్ వన్‌లో ఉండేలా హైదరాబాద్‌ను అభివృద్ధి చేశాం.అక్కడ గత పరిస్థితులు, అభివృద్ధి గురించి డిప్యూటీ సీఎంపవన్ కల్యాణ్ కూడా ప్రస్తావిస్తూ ఉంటారు. పీవీ నరసింహారావు ఆర్థిక సంస్కరణలు అమలు చేసి దేశం దశ దిశ మార్చారు. ఎన్టీఆర్ ప్రాంతీయ పార్టీ పెట్టినా, దేశ రాజకీయాలను శాసించారు. 2047 విజన్ డాక్యుమెంట్‌ను ఇప్పుడు ప్రకటించాం. ఇది ఏపీలో ఉండే ప్రతి వ్యక్తికి , ప్రతి ప్రాంతానికి మార్పునకు దిక్సూచి.తప్పకుండా ఈ ఫలితాలు ద్వారా రాష్ట్రం, ప్రజకు అన్ని విధాలా అభివృద్ధి చెందుతారు.తప్పకుండా మనందరకీ మంచి రోజులు వస్తాయి.. పిల్లలకు మంచి భవిష్యత్తు ఉంటుంది" అని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

రాష్ట్రాన్ని, దేశాన్ని నాశనం చేశారు

"కొంతమంది నాయకులు దూరదృష్టితో ప్రజలకు ఎంతో మంచి చేశారు. మరి కొంతమంది తమ స్వార్థం కోసం రాష్ట్రాన్ని, దేశాన్ని నాశనం చేశారు. గత ఐదేళ్లల్లో పొట్టి శ్రీరాములు స్వగ్రామంలో అభివృద్ధి లేకుండా చేశారు. రాష్ట్ర విభజన తర్వాత ఏపీ అభివృద్ధి కావాలని పని చేశాం. 2019 తర్వాత మూడు రాజధానుల పేరుతో రాష్ట్రాన్ని నాశనం చేశారు.ఒక్క అభివృద్ధి, ఒక్క ప్రాజెక్టు నిర్మాణం లేకుండా చేశారు. ఆరు నెలల పాలనలో వారి తప్పులను సరి చేయడమే సరిపోయింది. సంపద ప్రతిఒక్క కుటుంబానికి అందాలి, జీవన ప్రమాణాలు మారాలి. అందరూ ఆర్థిక అభివృద్ధితో, సంతోషంగా ఉండాలనేదే విజన్ 2047. ఎవరో కుట్రలు చేస్తే మీరు అందులో భాగస్వామ్యం కావద్దు.మీ నెత్తిన చెయ్యి పెట్టి అధికారంలోకి వచ్చాక మీ ఆస్తులే లాక్కున్న పరిస్థితి. పొట్టి శ్రీరాములు త్యాగాలతో పాటు, గత పాలకుల పాపాలు కుడా గుర్తు ఉంచుకోండి.లక్షా పాతిక వేలకోట్లు విద్యుత్ భారాలు ప్రజలపై మోపారు. ఇప్పుడు కేంద్రంలో మన పరపతి పెరిగింది కాబట్టి నిధులు వస్తున్నాయి. సుస్థిర పాలనతోనే అభివృద్ధి సాధ్యం అని పవన్ కల్యాణ్ తరచూ చెబుతుంటారు. రూ. 4 వేలు పెన్షన్ ఇవ్వడం దేశంలో ఎక్కడా లేదు. ఇబ్బందులు తాత్కాలికంగా ఉంటాయి... వాటిని అధిగమిస్తాం. మంచితో పాటు మనకు చెడు చేసిన వారినీ గుర్తుపెట్టుకోవాలి. మీరు గుర్తు పెట్టుకోకుంటే రాష్ట్రం మూడు ముక్కలే. 2025 మార్చి 16 నుంచి పొట్టి శ్రీరాములు 125 వ జయంతి ఉత్సవాలు ఘనంగా చేస్తాం.పొట్టి శ్రీరాములు పుట్టిన గ్రామాన్ని అభివృద్ధి చేస్తాం, ఇంటిని మెమోరియల్‌గా చేస్తాం. రాజధాని అమరావతిలో స్మృతి వనం ఏర్పాటు చేస్తాం. 2047 నాటికి మన తెలుగు వారంతా ఆర్థికంగా అభివృద్ధి సాధించాలి. ప్రతి కుటుంబానికి ఏడాదికి రూ.20-30 లక్షలు ఉండాలి" అని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు.

ఆ సంకల్పంతోనే పని చేస్తాం

"ఆ సంకల్పంతోనే మేమంతా కలిసి పని చేస్తాం. ఐటీ గురించి నాటి నుంచి నేటి వరకు మాట్లాడే ఏకైక వ్యక్తిని నేనే. ఒక్క బటన్ నొక్కితే చాలు ఏదైనా క్షణాల్లో పని జరుగుతుంది. రైతులకు ధాన్యం డబ్బులు ఇవ్వకుండా పారిపోయారు. మేము రూ.1650 కోట్లు ఆ బాకీ రైతులకు ఇచ్చాం. రైతు నుంచి ధాన్యం తీసుకున్న వెంటనే డబ్బులు పడే ఆలోచన చేస్తున్నాం. త్వరలోనే వాట్సాప్ గవర్నెన్స్‌ను అమలు చేస్తున్నాం. ఒక్క మెసేజ్‌తో మీ సమస్యలు, ఇబ్బందులు తీరుస్తాం. ప్రజలు కూడా మా ప్రభుత్వానికి సహకరించాలని విజ్ఞప్తి. దేశంలోనే ఆదర్శవంతంగా ఉండేలా సుపరిపాలన చేయాలనేది మా అభిమతం.అభివృద్ధి, సంక్షేమం, ఆదాయం లక్ష్యంగా పాలన సాగిస్తాం. ఒకేసారి రాష్ట్రంలో అన్ని గ్రామాల్లో సభకు, రూ.4 వేల కోట్లతో అభివృద్ధి పనులు పవన్ కల్యాణ్ సారధ్యంలో జరుగుతున్నాయి.గోదావరిలో మునిగిన పోలవరంను మళ్లీ పూర్తి చేసేలా పనులు మొదలు పెట్టాం.నమ్మకం పోయిన తరువాత అప్పులు పుట్టని పరిస్థితి.గత పాలకుల వల్ల ఇప్పుడు మన రాష్ట్రం వైపు ఎవరూ చూడటం లేదు. మేము వాస్తవ పరిస్థితి చెప్పి... నిధులకోసం కష్ట పడుతున్నాం. ఐదేళ్ల నిధులు ఒకేసారి డ్రా చేసిన ఘనులు గత పాలకులు. వారివి అన్ని దొంగ బుద్దులే... అన్నీ దొంగ నాటకాలే.. ఇప్పుడు నిధులు వచ్చే మార్గం లేక.. కొత్త దారులు వెతుకుతున్నాం" అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## కుటుంబ పాలనలో రాజ్యాంగ దుర్వినియోగం

**నెహ్రూ నుంచి నాలుగో తరం వరకూ అదేతీరు**

**ఎమర్జెన్సీతో ఇందిర హక్కులనూ ఉల్లంఘించారు**

**కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగం రక్తం రుచి మరిగింది**

**బీజేపీ తెచ్చిన సవరణలన్నీ మంచి కోసమే**

**రాజ్యాంగంపై లోక్‌సభ చర్చలో ప్రధాని మోదీ**

న్యూఢిల్లీ, డిసెంబరు 14: దేశాన్ని 55 ఏళ్లు పాలించిన నెహ్రూ-గాంధీ కుటుంబమే రాజ్యాంగాన్ని అత్యధికంగా దుర్వినియోగం చేసిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. తొలి ప్రధాని నెహ్రూ స్వయంగా రాజ్యాంగ దుర్వినియోగానికి పాల్పడ్డారని, ఆయన బాటలోనే తనయ ఇందిరాగాంధీ నడిచిందని వ్యాఖ్యానించారు. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లయిన సందర్భంగా లోక్‌సభలో చర్చకు ప్రధాని మోదీ సమాధానం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన సుదీర్ఘంగా రెండు గంటలు మాట్లాడారు. అంబేద్కర్ నేతృత్వంలో రాజ్యాంగకర్తలు అద్భుత రాజ్యాంగాన్ని రచించారని, దాన్ని నెహ్రూ-గాంధీ కుటుంబం ఇష్టం వచ్చినట్లు మార్చేసిందని వ్యాఖ్యానించారు. 1951లో తొలి సవరణతో నెహ్రూ రాజ్యాంగ దుర్వినియోగానికి తెర తీశారని చెప్పారు. రాజ్యాంగం అడ్డొస్తే మార్చేద్దామని స్వయంగా నెహ్రూ రాష్ట్రాల ముఖ్యమంత్రులకు లేఖ రాశారని ప్రస్తావించారు. 1975లో ప్రజల రాజ్యాంగ హక్కులన్నీ ఉల్లంఘిస్తూ ఇందిరాగాంధీ ఎమర్జెన్సీ విధించినపుడు రాజ్యాం?గానికి కేవలం 25 ఏళ్లు మాత్రమేనన్నారు. రాజ్యాంగాన్ని ఎడాపెడా మార్చే సంప్రదాయానికి తొలి ప్రధానిగా నెహ్రూయే తెర తీశారన్నారు. తండ్రి అడుగు జాడల్లో ఇందిరాగాంధీ సుప్రీంకోర్టు తీర్పులను కూడా తోసిరాజని 1971లో రాజ్యాంగాన్ని అడ్డగోలుగా మార్చేశారని చెప్పారు. ఇందిర న్యాయ వ్యవస్థను తన చెప్పుచేతల్లోకి తెచ్చుకొనే ప్రయత్నాల్లో భాగంగా వాటి రెక్కలు కత్తిరిస్తూ రాజ్యాంగ సవరణలు చేశారన్నారు. రాజీవ్‌గాంధీ ప్రధానమంత్రి అయ్యాక ఆ కుటుంబం తీరులో మార్పేమీ లేదని చెప్పారు.

షాబానో కేసులో మహిళల హక్కులను గౌరవిస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ఓటుబ్యాంకును కాపాడుకొనే ప్రయత్నాల్లో భాగంగా రాజీవ్‌గాంధీ సంబంధిత చట్టాల సవరణ ద్వారా నిర్వీర్యం చేశారన్నారు. రాజ్యాంగం రక్తం రుచి మరిగిన కాంగ్రెస్ కుటుంబం నుంచి నాలుగో తరం కూడా రాజ్యాంగం మీదదాడిని కొనసాగిస్తూనే ఉందని వ్యాఖ్యానించారు. ఆ కుటుంబ పాలనలో 75 సార్లు రాజ్యాంగాన్ని సవరించారన్నారు. ఆ పార్టీ రాజ్యాంగం ప్రకారం భారతదేశ తొలి ప్రధాని పటేల్ కావాలని అన్నారు. కాంగ్రెస్ కమిటీలు ప్రధానిగా వల్లభాయ్ పేరును ప్రతిపాదించినా, నెహ్రూ పేరును ఒక్క పీసీసీ ప్రతిపాదించకపోయినా ఆయన్నే ప్రధానిని చేశారని గుర్తు చేశారు. వెనుకబడిన కులాల నుంచి సీతారాం కేసరి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఎన్నికైతే ఆయన్ను బాత్రూంలో బంధించి, పార్టీని కుటుంబం లాగేసుకుందని ఆరోపించారు. 1998లో వాజ్‌పేయి ఎంపీలను కొనుక్కొని ప్రభుత్వాన్ని బతికించుకొనే అవకాశం ఉన్నా రాజ్యాంగ స్ఫూర్తికి కట్టుబడి అధికారాన్ని వదులుకున్నారని ప్రస్తావించారు. కాంగ్రెస్ పాలనలో ఎంపీలను కొనడానికి ఉపయోగించిన కరెన్సీ కట్టలను పార్లమెంటులో ప్రదర్శించిన విషయాన్ని ప్రస్తావించారు. రాజ్యాంగాన్ని బీజేపీ కూడా సవరించిందని, అయితే, మంచి పనుల కోసమే చేశామని చెప్పారు.

## జమిలీ ఎన్నికలపై పెమ్మసాని చంద్రశేఖర్ కీలక వ్యాఖ్యలు

బిల్లు పెట్టిన తర్వాత ఏముందో చూడాలని అన్నారు. సీఎం చంద్రబాబు ఆలోచనలు ప్రొగ్రెసివ్‌గా ఉంటాయని తెలిపారు. వీవీఐటీలో గూగూల్ ఏఐ స్కిల్లింగ్ సెంటర్‌ను ఇవాళ(ఆదివారం) కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ప్రారంభించారు.

ఎక్కువ మంది బిల్లుకు మద్దతు ఇవ్వాల్సి ఉంటుందని తెలిపారు. స్కిల్ హబ్‌గా ఏపీని తయారు చేస్తున్నారని అన్నారు. ఇందులో భాగంగానే గూగూల్‌తో ఒప్పందం చేసుకున్నారని చెప్పారు. వీవీఐటీలో పైలట్ ప్రాజెక్టుగా అమలు చేస్తున్నామని అన్నారు. ఇంజనీరింగ్ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇటువంటి కార్యక్రమాలు ద్వారా ఐటీలో మంచి ఫలితాలు వస్తాయని చెప్పారు. యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. అంతర్జాతీయంగా ఏపీకి సంబంధాలు ఏర్పాడతాయని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ పేర్కొన్నారు.

జింఖానా వారి సేవలు అభినందనీయం..

అంతకుమందు.. గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రిలో జింఖానా వారి సేవలు అభినందనీయమని ప్రశంసించారు. జీజీహెచ్‌లో నూతన భవనాల నిర్మాణానికి కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ఇవాళ(ఆదివారం) శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే చదలవాడ అరవింద్ బాబు, ఏపీఐడీసీ ఛైర్మన్ డేగల ప్రభాకర్ పాల్గొన్నారు . ఈ సందర్భంగా పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ...లీడర్ షిప్ తీసుకోని ముందుకు వెళ్తున్న జింఖానా సభ్యులు పొదిల ప్రసాద్‌కు ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వ ఆస్పత్రిలో నిర్మిస్తున్న తల్లి పిల్లల వార్డుకు వినియోగిస్తున్న ప్రతి రూపాయి టాక్స్ చెల్లింపు చేసినవి అవడం ఎంతో ఆనందంగా ఉందని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు.

## సీఎం చంద్రబాబుపై వైసీపీ అధినేత జగన్ విమర్శలు

ఆయన 14 ఏళ్ల పాలనా కాలంలో ఒక్క ఏడాదైనా మిగులు ఆదాయం కనిపించిందా? మరి ఇంకెక్కడ సంపద సృష్టి? అంటూ ధ్వజమెత్తారు.

చంద్రబాబుకు సంపద సృష్టించే శక్తి లేదని, సమగ్రమైన ఆర్థిక నియంత్రణ కూడా లేదని తెలిపారు. ఇప్పుడు విజన్-2047 డాక్యుమెంట్ ద్వారా ఏపీ ఆర్థిక వ్యవస్థను 2.4 ట్రిలియన్ డాలర్లు చేస్తానంటూ చంద్రబాబు కట్టుకథ చెబుతున్నాడని మండిపడ్డారు. మామూలుగానే ఏ రాష్ట్రంలో అయినా కాలం గడిచే కొద్దీ ఆర్థిక వ్యవస్థ కొంచెం పెరుగుతుందని... కానీ సంపద సృష్టి ఎప్పుడూ చేయని బాబు గారు మాత్రం, ఆ పెరుగుదల తన వల్లేనని చెప్పుకుంటుంటారని విమర్శించారు. సంపద సృష్టి అటుంచి ప్రభుత్వ ఆస్తులను అమ్మేసి సంపదను ఆవిరి చేస్తుంటాడని వివరించారు. ప్రభుత్వంలో సృష్టించిన ఆస్తులను చంద్రబాబు తన వారికి అమ్మేసేందుకు ప్రయత్నిస్తున్నారని జగన్ ఆరోపించారు. పేదరిక నిర్మూలన అమలు కార్యక్రమాలన్నింటినీ తీసివేసి... పేదలను మరింత పేదలుగా తయారుచేస్తున్నాడని... మరి చంద్రబాబుకు విజన్ ఉందని ఎలా అనుకుంటారు? అంటూ జగన్ ధ్వజమెత్తారు. "విజన్-2047 పేరిట చంద్రబాబు మరోసారి పబ్లిసిటీ స్టంట్ కు దిగారు. ప్రజలను మాయచేయడానికి ఇదొక ఎత్తుగడ. 1998లో కూడా చంద్రబాబు ఇలాగే విజన్-2020 పేరిట డాక్యుమెంట్ తెచ్చారు. రాష్ట్ర చరిత్రలో అదొక చీకటి అధ్యాయం. రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు, పనుల కోసం వలసలు వెళ్లారు, ఉపాధి లేక, ఉద్యోగాల్లేక ప్రజలు అష్టకష్టాలు పడ్డారు. వీటన్నింటినీ దాచిపెట్టి చంద్రబాబు తన విజన్ కోసం నడిపించిన ప్రచారం అంతా ఇంతా కాదు. అప్పటి స్విట్జర్లాండ్ ఆర్థికమంత్రి పాస్కల్ హైదరాబాద్ వచ్చిన సమయంలో... ఇలా విజన్ డాక్యుమెంట్ల పేరిట అబద్ధాలు చెబితే మా దేశంలో అయితే జైలుకు గానీ, ఆసుపత్రికి గానీ పంపిస్తామని అన్నారు. చివరికి ప్రజలు కూడా ఆ డాక్యుమెంట్ ను వ్యతిరేకించారు. 2014లోనూ చంద్రబాబు విజన్-2029 అన్నారు... అది కూడా ప్రచార ఆర్భాటంగానే మిగిలిపోయింది" అని జగన్ విమర్శనాస్త్రాలు సంధించారు. ఈ మేరకు భారీ ట్వీట్ చేశారు.

## తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్ర ప్రజల సంక్షేమం,అభివృద్ధి డాక్టర్ జాకీర్.



**ముమ్మరంగా తెదేపా సభ్యత్వ నమోదు కార్యక్రమం.**
**వెలుగోడు లో రికార్డు స్థాయిలో తెదేపా సభ్యత్వ నమోదు.**

వెలుగోడు డిసెంబర్ 15 రిపబ్లిక్ న్యూస్ ఆంధ్ర రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభివృద్ధి తెలుగుదేశం పార్టీకే సాధ్యమని తెలుగుదేశం పార్టీ మైనారిటీ జిల్లా నాయకులు డాక్టర్ జాకీర్ హుస్సేన్ అన్నారు. ఆదివారం నాడు ఎమ్మెల్యే బుడ్డ రాజశేఖర్ రెడ్డి ఆదేశాలతో గండిపేట, సి పి నగర్ కాలనీలకు సంబంధించిన 19వ వార్డులో డాక్టర్ జాకీర్ హుస్సేన్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా డాక్టర్ జాకీర్ హుస్సేన్ మాట్లాడుతూ వెలుగోడు పట్టణంలో అన్ని వార్డులలో రికార్డు స్థాయిలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వాలు నమోదు అవుతున్నాయి అన్నారు ఈ కార్డు ద్వారా ప్రజలకు అనేక సదుపాయాలు కలుగుతాయి అన్నారు . సభ్యత్వ నమోదు చేసుకున్న వారికి ప్రమాద బీమా తో పాటు పలు రకాల లబ్ది ఉంటుందన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన అనంతరం రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం పరుగులు తీస్తుందన్నారు.యువతకు ఉపాధి కోసం యువ నాయకుడు నారా లోకేష్ తో పాటు చంద్రబాబు నాయుడు అనేక రకాల పారిశ్రామికవేత్తలను రాష్ట్రానికి ఆహ్వానించి వారు పెట్టుబడులు పెట్టేలా కృషి చేయడం హర్షించదగ్గ విషయం అన్నారు.సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయవంతం చేసి నియోజకవర్గంలోనే మొదటి స్థానంలో ఉండేలా నాయకులు కార్యకర్తలు ఉత్సాహంగా నమోదు కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు. ఈ నమోదు కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు ఖలీల్ ఖాన్ ఐటి డిపి షాకీర్ ,జునేత్ వార్డు ఇన్చార్జి చిన్న ఆంజనేయులు తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములు కి ఘన నివాళులు.



**అమరజీవి త్యాగ ఫలితమే నేటి తెలుగు రాష్ట్రాలు.**
**వెలుగోడు డిసెంబర్ 15 రిపబ్లిక్ న్యూస్**

అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతిని పురస్కరించుకొని వెలుగోడు పట్టణ పొట్టి శ్రీరాములు సెంటర్లో ఉన్న అమరజీవి విగ్రహానికి తెలుగుదేశం పార్టీ నాయకులు, జనసేన నాయకులు జనసేన నాయకులు పూలమాలలు వేసి ఘననివాళులుఅర్పించారు.అదేవిధంగాఎంపీడీవోకార్యాలయంలో అమరజీవి చిత్రపటానికి ఎంపీపీ లాలం రమేష్, ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి, ఏ ఓ నరసింహారెడ్డి ఘన నివాళులు అర్పించారు, ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ నాడు అమరజీవి త్యాగ ఫలితంతోనే మన తెలుగు రాష్ట్రాలు ఏర్పడ్డాయి అన్నారు.అటువంటి మహనీయుని స్మరించుకోవడం మనందరిబాధ్యతఅన్నారు. దేశం రాష్ట్రం కోసం త్యాగాలు చేసిన వారి జీవిత చరిత్రను నేటి చిన్నారులకు ,విద్యార్థులకు తెలియజేయవలసిన బాధ్యత కూడామనఅందరిపైఉందన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఖాలీలుల్లా ఖాన్ ,బలుసాని రాము, సంజీవరాయ ప్రసాద్, జనసేన నాయకులు షాలుబాషా తదితరులు పాల్గొన్నారు.

## వర్చువల్ క్లాస్ రూం ఏర్పాటు కోసం భవనాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



**కర్నూలు డిసెంబర్ 15 (రిపబ్లిక్ న్యూస్)::**

నగరం లోని సంకల్ బాగ్ లో ఉన్న మున్సిపల్ బిల్డింగ్ లో వర్చువల్ క్లాస్ రూమ్ ఏర్పాటును జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పరిశీలించారు.

ఆదివారం డిఇఓ శామ్యూల్ పాల్ , మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ రవీంద్ర బాబు తో కలసి కలెక్టర్ వర్చువల్ క్లాస్ రూం ఏర్పాటు కోసం భవనాన్ని పరిశీలించారు.. కలెక్టరేట్ లోని డీఈవో కార్యాలయం లో పదవతరగతి విద్యార్థుల కోసం ఏర్పాటుచేసిన వర్చువల్ క్లాస్ రూం చిన్నదిగా ఉండడంతో విశాలమైన భవనంలో ఏర్పాటు చేయాలన్న ఉద్దేశ్యంతో నగరం లోని సంకల్ బాగ్ లో ఉన్న మున్సిపల్ భవనాన్ని పరిశీలించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అన్ని యాజమాన్య పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న ప్రతి ఒక్కరికీ వర్చువల్ తరగతులు నిర్వహించేందుకు స్టూడియో ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.. ఈ ఏడాది ప్రయోగాత్మకంగా పదవతరగతి విద్యార్థులకు వర్చువల్ తరగతులు నిర్వహించడం జరుగుతోందని, ప్రతి పాఠశాలకు హై స్పీడ్ ఇంటర్నెట్ కనెక్షన్ కల్పించి, విద్యార్థులకు పాఠాలు బోధించడం జరుగుతుందన్నారు. మున్సిపల్ భవనాన్ని పరిశీలించిన అనంతరం, ఇంకా మెరుగైన వసతులు కలిగిన భవనం కార్పొరేషన్ పరిధిలో ఉంటే రెండు, మూడు రోజుల్లో పరిశీలించి తెలియచేయాలని కలెక్టర్ డీఈఓను, మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు.

అనంతరం కలెక్టర్ తుంగభద్ర నదీ తీర ప్రాంతాన్ని పరిశీలించారు. నదీ తీర ప్రాంతాల పరిశుభ్రత, సుందరీకరణ పై కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబుకు సూచనలు ఇచ్చారు. అనంతరం హరహరి క్షేత్రం లోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామిని, శ్రీ కాశీవిశ్వేశ్వర స్వామిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ అధ్యక్షులు సి.చంద్రశేఖర్ మర్యాదపూర్వకంగా కలెక్టర్ గారికి స్వాగతం పలికారు.

# పాములపాడు జడ్పీ హైస్కూల్లో ఘనంగా అమరజీవి పొట్టి శ్రీరాములు 72 వ వర్ధంతి కార్యక్రమం





**పాములపాడు డిసెంబర్ 15 (రిపబ్లిక్ న్యూస్):-**

ఈరోజు పాములపాడు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో అమరజీవి పొట్టి శ్రీరాములు 72వ వర్ధంతి సందర్భంగా పొట్టి శ్రీరాములు చిత్రపటానికి ప్రధానోపాధ్యాయులు బి.గోపాల్, ఉపాధ్యాయులు దామరేకుల.రవి, ఎస్సీ బాలికల వసతి గృహం వార్డెన్ అనితలు పూలమాలలు వేసి , ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈసందర్భంగా హెడ్మాస్టర్ బి.గోపాల్,ఉపాధ్యాయులు దామరేకుల.రవి, ఎస్సీ బాలికల హాస్టల్ వార్డెన్ అనితలు మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు గారి జీవిత చరిత్రను, ఆయన సేవలను ,తెలుగువారి ప్రత్యేక రాష్ట్రం కోసం ఆయన ప్రాణత్యాగాన్ని విద్యార్థులకు వివరించారు.

పొట్టి శ్రీరాములు 16-3-1901 సంవత్సరం నెల్లూరులో జన్మించారన్నారు. ఆయన మద్రాస్ నగరంలో19/10/1953వ తేదీన ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి 58రోజులు ఆకలితో అలమటించి 15-12-1952 తేదీన మరణించడం జరిగిందన్నారు.

నాడు ఆయన ప్రాణత్యాగం ఫలితమే ఈనాటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము ఏర్పడిందన్నారు. ప్రాణత్యాగం చేసిన ఆయనను అమరాజీవిగా కొనియాడాలన్నారు.

పొట్టి శ్రీరాములు వర్ధంతిని పురష్కరించుకుని ప్రతి సంవత్సరం "ఆత్మార్పణ దినం"గా జరుపుకోవాలని ప్రభుత్వం ప్రకటించడం హర్షించదగ్గ విషయం అని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగాలు మరువలేము





**-పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు**

**నంద్యాల క్రైం, డిసెంబర్ 15, (రిపబ్లిక్ న్యూస్):**

జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ కార్యాలయంలో టౌన్ డిఎస్పి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా ఆదివారం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ డిసెంబర్ 15వ తేదీని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు ఆత్మార్పణ దినోత్సవంగా ప్రకటించడం జరిగింది. పొట్టి శ్రీరాములు ఆంధ్రరాష్ట్ర అవతరణ కోసం చేసిన ప్రాణ త్యాగం మరువలేనిది. ఆంధ్ర రాష్ట్రం అవతరించక ముందు మనం మద్రాసీయులంగా పిలవబడే వాళ్ళం అక్కడి నుండే పరిపాలన జరిగేది. మన తెలుగువారికి ప్రత్యేక రాష్ట్రం కావాలని పొట్టి శ్రీరాములు 1952 సంవత్సరంలో అక్టోబర్ నెలలో బులుసు సాంబమూర్తి ఇంటి వద్ద ఆమరణ నిరాహార దీక్ష చేయడం జరిగింది. సుమారు 56 రోజులపాటు నిరాహార దీక్ష చేసి ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ప్రాణ త్యాగం చేయడం జరిగింది. ఆయన చేసిన ప్రాణ త్యాగ ఫలితంగానే ఆంధ్ర రాష్ట్రం ఏర్పడి మనమందరం ఆంధ్రులముగా పిలవబడుతున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్లు మంజునాథ్ నాగభూషణం శ్రీనివాసులు, ఆర్.ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి పడవ పోటీల లో పతకాలు
# సాధించిన నంద్యాల బాలికలకు అభినందన

**నంద్యాల డిసెంబర్ 15 (రిపబ్లిక్ న్యూస్):**

నంద్యాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కెనోయింగ్, కెయాకింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మొట్టమొదటిసారిగా నంద్యాల పెద్ద చెరువులో జరిగిన రాష్ట్రస్థాయి పడవ పోటీలలో నంద్యాల సునీత ఒకేషనల్ కళాశాల, మదర్ థెరిసా ఒకేషనల్ జూనియర్ కళాశాలకు చెందిన అమ్మాయిలు పతకాలు సాధించారు. డ్రాగన్ బోట్ పడవ పోటీ మిక్సిడ్ విభాగంలో వర్ష,స్పందన,తబిత మొదటి స్థానం సాధించి బంగారు పతకాలు సాధించారు. కెయాకింగ్ వ్యక్తి గత పడవ పోటీ విభాగంలో కూడా ఈ ముగ్గురు కాంస్య పతకాలు సాధించారు. రాష్ట్ర స్థాయి పోటీలలో ప్రతిభ కనబరిచిన వీరిని ఆదివారం కళారాధన కార్యాలయంలో జరిగిన అభినందన కార్యక్రమంలో రాష్ట్ర ఐ ఎం ఎ మాజీ అధ్యక్షులు,కర్నూలు జిల్లా కెనోయింగ్, కెయాకింగ్ సంఘం వ్యవస్థాపక మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ క్రీడా కారులను అభినందించారు. నంద్యాలకు రాష్ట్రస్థాయిలో గుర్తింపు తీసుకురావడం హర్షణీయమన్నారు. నంద్యాల లో కొన్ని సంవత్సరాల క్రితం ఈ పడవ పోటీల శిక్షణా శిబిరం నిర్వహించామని, ఇప్పుడు రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహించడం,అందులో నంద్యాల క్రీడాకారులు ప్రతిభ కనబరిచిన నేపథ్యంలో నంద్యాల పెద్ద చెరువులో ఈ క్రీడ అభివృద్ధికి మంచి అవకాశాలు ఉన్నాయన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం పర్యాటక,యువజన,సాంస్కృతిక శాఖ తరపున నూతన క్రీడా విధానం ప్రకటించారని,గుర్తింపు పొందిన అన్ని రకాల క్రీడల అభివృదికి రాష్ట్ర నూతన క్రీడా పాలసి దోహదం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ కిరణ్ కుమార్,ప్రిన్సిపల్ శైలజ,అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సురేష్, కళారధన కార్య వర్గ సభ్యుడు శివ రామి రెడ్డి పాల్గొన్నారు.



## ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ప్రాణ త్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు

**-జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

**కర్నూలు, డిసెంబర్ 15, రిపబ్లిక్ న్యూస్ ::**

ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ప్రాణ త్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు అని, వారి త్యాగం మరువలేనిది అని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు.

ఆదివారం అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా కలెక్టరేట్ లోని మిని కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలుగు ప్రజలకు ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు ప్రాణాలర్పించిన పొట్టి శ్రీరాములు ను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలన్నారు..నేటి యువత పొట్టి శ్రీరాములు అడుగుజాడల్లో నడిచి రాష్ట్రానికి, దేశానికి తమ వంతు సేవ చేయాలని పిలుపునిచ్చారు.. పొట్టి శ్రీరాములు గాంధీజీ స్ఫూర్తితో సబర్మతి ఆశ్రమంలో చేరి స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్నారన్నారు. ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని జైలుశిక్ష అనుభవించిన దేశ భక్తుడన్నారు.. ఆంధ్రరాష్ట్ర సాధన కొరకు మద్రాసులో 1952 అక్టోబర్ 19న నిరాహారదీక్ష ప్రారంభించారని, ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర సాధనలో 1952 డిసెంబర్ 15న అసువులు బాసారని తెలిపారు. ఆంధ్రుల కోసం ఆయన చేసిన త్యాగం చిరస్మరణీయం అని కలెక్టర్ పేర్కొన్నారు.




కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చిరంజీవి, బిసి సంక్షేమ అధికారిణి వెంకట లక్ష్మమ్మ, జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ దీప్తి, కలెక్టర్ కార్యాలయం ఏవో విజయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్ర రాష్ట్ర కోసం ఆత్మార్పణ చేసిన శ్రీ పొట్టి శ్రీరాములు చిరస్మరణీయులు.

## -అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు 72వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు.

## రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ , జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.



నంద్యాల ప్రతినిధి, డిసెంబర్ 15, రిపబ్లిక్ న్యూస్

ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు ఆమరణ నిరాహార దీక్ష చేసి, ప్రాణాలర్పించిన అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములును ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. ఆదివారం అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు 72వ వర్ధంతి సందర్భాన్ని పురస్కరించుకొని నంద్యాల పట్టణంలోని సంజీవ్ నగర్ గేట్ దగ్గర ఉన్న అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహానికి రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ ఎం డీ ఫరూక్, జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, మున్సిపల్ చైర్మన్ మాబున్నిసా తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ గతంలో దేశ నాయకుల జయంతులు జరుపుకునే వారమని ప్రత్యేక రాష్ట్రం కోసం ప్రాణాలర్పించిన శ్రీ పొట్టి శ్రీరాములు వర్ధంతిని కూడా నిర్వహించి ఘన నివాళులు అర్పించాలని ఆ రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిందన్నారు. దేశవ్యాప్తంగా భాషా ప్రయుక్త రాష్ట్రాల కోసం కృషిచేసిన వారి సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని మంత్రి తెలిపారు. శ్రీ పొట్టి శ్రీరాములును స్ఫూర్తి గా తీసుకొని స్వర్గీయ ఎన్. టి. రామారావు ప్రతి ఒక్క కార్యక్రమానికి ముందు తెలుగు, తెలుగు పదం చేర్చారన్నారు. మద్రాసు రాష్ట్రంలో విలీనమై వుండే తెలుగు ప్రజల కొరకు ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కావాలని ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలర్పించిన శ్రీ పొట్టి శ్రీరాములు సేవలను ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలన్నారు. ఆయన ఆత్మార్పణ ఫలితంగా కర్నూలు రాజధానిగా 1953 నవంబర్ 1 న ఆంధ్ర రాష్ట్రం ఏర్పరచారని మంత్రి పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు వర్ధంతిని ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం ఆత్మార్పణ దినోత్సవంగా నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసిందని ఈ మేరకు నంద్యాల పట్టణంలో శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించుకున్నామన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ ప్రభావంతో సత్యం, అహింస అనే ఆశయాల ప్రభావంతో స్వాతంత్రోద్యమంలో శ్రీ పొట్టి శ్రీరాములు అనేక సంఘటనల్లో చురుకుగా పాల్గొన్నారన్నారు. భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు కారణభూతుడైన శ్రీ పొట్టి శ్రీరాములు త్యాగనిరతి వల్లే ఆంధ్ర రాష్ట్రం ఆవిర్భవించిందని కలెక్టర్ తెలిపారు. ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం 52 రెండు రోజులు కఠోర నిరాహార దీక్ష చేసి 1952 డిసెంబర్ 15న శ్రీ పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ చేశారన్నారు. ఆయన త్యాగనిరతి ఎన్నో రాష్ట్రాలకు ఆదర్శమై ప్రత్యేక రాష్ట్రాలుగా ఏర్పాటయ్యే అవకాశానికి నాంది పలికాయన్నారు.

శ్రీ పొట్టి శ్రీరాములు ఆశయాలను ఆదర్శంగా తీసుకుని వారి వర్ధంతికి ఘనమైన నివాళులర్పించడం మనందరి బాధ్యతని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు కలెక్టరేట్లో ప్రజా వినతుల స్వీకరణ



జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా, ఐ.ఎ.ఎస్

నంద్యాల, డిసెంబర్ 15:-

నంద్యాల పట్టణం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో నేడు "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించనున్నట్లు జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి, ప్రజల నుంచి అర్జీలు స్వీకరించే ప్రక్రియను "పబ్లిక్ గ్రివియన్స్ రెడ్రెస్సల్ సిస్టం (పిజిఆర్ఎస్)" ద్వారా చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించే "పబ్లిక్ గ్రివియన్స్ రెడ్రెస్సల్ సిస్టం" కార్యక్రమానికి నేటి ఉదయం 9-30 గంటలకు జిల్లాధికారులందరూ హాజరు కావాలని కలెక్టర్ తెలిపారు. అలాగే జిల్లా కేంద్రంతో పాటు మండల, నియోజకవర్గ, డివిజన్ స్థాయిలో కూడ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆమె ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## తెలుగువారి ఆత్మగౌరవం కోసం ఆత్మార్పణం చేసిన మహనీయుడు

# పొట్టి శ్రీరాములు- మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్.





కర్నూలు డిసెంబర్ 15 రిపబ్లిక్ న్యూస్

తెలుగు మాట్లాడే వారంతా ఒకటిగా ఉండాలని, ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం పోరాడి ప్రాణాలు అర్పించిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అని మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ కొనియాడారు. పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా స్థానిక పూల బజార్ నందు ఉన్న ఆయన విగ్రహానికి టీజీ వెంకటేష్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగువారి కోసం ఆత్మ త్యాగం చేసిన పొట్టి శ్రీరాములుకు లభించాల్సిన అంత గౌరవం లభించలేదని అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలో ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పొట్టి శ్రీరాములు త్యాగాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకుని, గౌరవించే విధంగా ఈ రోజును ఆత్మార్పణ దినోత్సవం గా జరపాలని నిర్ణయించడం అభినందనీయమన్నారు. పొట్టి శ్రీరాములు భౌతికంగా మన మధ్యన లేకపోయినప్పటికీ, తెలుగు మాట్లాడే వారందరికీ ఆయన ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని టీజీ వెంకటేష్ అన్నారు. పొట్టి శ్రీరాములు చేసిన త్యాగానికి గుర్తుగా చెన్నైలో ఉన్న ఆయన ఇంటిని గ్రంథాలయం లేదా మ్యూజియం లాంటి స్మారక చిహ్నంగా మార్చి, అందుకు అవసరమైన నిధులు ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ అందించాలని టీజీ కోరారు. పొట్టి శ్రీరాములు సేవలను అటు తమిళనాడు ప్రభుత్వం కానీ, ఆంధ్ర రాష్ట్రం విడిపోయిన తర్వాత తెలంగాణ ప్రభుత్వం కానీ పట్టించుకోవడం లేదు కనుక చంద్రబాబు నేతృత్వంలోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమే చొరవ చూపాలని ఆయన కోరారు. అలాగే పొట్టి శ్రీరాములు వారసులు ఎవరైనా ఉన్నా వారిని ఆదుకోవాల్సిన అవసరం కూడా ఎంతైనా ఉందని టీజీ వెంకటేష్ అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి రాగానే ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఆర్యవైశ్యల ఆదరాభిమానాలను పొందాడన్నారు. తెలంగాణలో ఉన్నటువంటి పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పేరును మార్చే ఆలోచనలో అక్కడి ప్రభుత్వం ఉందని కొత్తగా ఎవరి పేరునైనా పెట్టాలనుకుంటే మరొక యూనివర్సిటీ ని ఏర్పాటు చేసి వారి పేరు పెట్టాలి గాని, శ్రీరాములు గారి పేరు తీసేయకూడదని టీజీ కోరారు. యూనివర్సిటీకి ఆయన పేరు కొనసాగిస్తే ఆర్యవైశ్యులు మరింతగా అభిమానించే వ్యక్తి రేవంత్ రెడ్డి అవుతారని టీజీ అన్నారు.

డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆర్యవైశ్యుల పట్ల చాలా సానుకూల ధోరణితో అభిమానంతో ఉన్నారని, ఆర్యవైశ్యులు అంటే కష్టించి పని చేసే వారిని ఆయన అనడం ఆర్యవైశ్య పట్ల ఆయనకున్న అభిమానానికి నిదర్శనం అన్నారు. నూటికి నూరు శాతం కష్టపడి సంపాదించే గుణం ఉన్న ఆర్యవైశ్యులకు ఎటువంటి కష్టం వచ్చినా, తన దృష్టికి తెస్తే ఆదుకునేందుకు తాను ఎల్లప్పుడూ ముందు ఉంటానని టీజీ వెంకటేష్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పరమేష్, ఇల్లూరు లక్ష్మయ్య, మహేష్ శేషగిరి శెట్టి, విఠల్ శెట్టి, వాయుగండ్ల సుబ్బారావు, మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు మరకత లింగేశ్వర ఆలయంలో పూజలు



మహానంది, డిసెంబరు15, (రిపబ్లిక్ న్యూస్)

పరమ శివుని జన్మనక్షత్రం సందర్భంగా శ్రీ గంగా గౌరీ సమేత మరకత లింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు కనుమర్ల పూడి మస్తాన్ రావు తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ఆరుద్రా నక్షత్రం సందర్భంగా అన్నాభిషేకం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

# దివ్యాంగులకు కమ్యూనిటీ హాల్ నిర్మించి ఇస్తాంఅర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్-ఇంటి స్థలం

-కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి






దివ్యాంగులకు కమ్యూనిటీ హాల్ ఒకటి నిర్మించి ఇస్తానని కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవంలో భాగంగా నిర్వహిస్తున్న వారోత్సవాల్లో ఆదివారం ఆయన పాల్గొన్నారు. దివ్యాంగుల సమస్యలను ఆయన తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దివ్యాంగులందరికీ ఇంటి స్థలం, పెన్షన్ అందేలా చూస్తామని తెలిపారు. విడతల వారీగా కాలనీలోని ప్రతి రోడ్డును సిసి రోడ్లుగా మారుస్తామని, కరెంటు సరఫరాను మెరుగుపరుస్తామని తెలిపారు. దివ్యాంగులందరికీ వారు నివసించే గ్రామాల్లోనే ఇళ్ల స్థలాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల నాయకుడు మండవ వెంకట్రావు, కావలి ఒకటవ పట్టణ ఎస్సై సుమన్, తెలుగుదేశం నాయకులు శివ, దివ్యాంగుల నాయకులు మహబూబ్ బాషా, మాలకొండయ్య, సుబ్రహ్మణ్యం, కోడూరు సోమయ్య, ఆదోని రమణయ్య, శెట్టిపల్లి రామయ్య, మాధవరావు, తల్లిబోయిన శ్రీనివాసులు, శంకర్ రాజు, మరియమ్మ, కొండూరు పోలమ్మ భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# హైందవ శంఖారావం భారీ బహిరంగ సభ

మహానంది, డిసెంబర్ 15,(రిపబ్లిక్ న్యూస్):

విజయవాడలో జనవరి 5న జరిగే హైందవ శంఖారావం భారీ బహిరంగ సభ విజయవంతం చేయాలని విభాగ్ బౌద్ధిక్ ప్రముఖ్ మన్నవ వేణుగోపాల్ పేర్కొన్నారు.మహానంది మండల కేంద్రం తిమ్మాపురం గ్రామంలో హైందవ శంఖారావం బ్యానర్లు ఆవిష్కరించి,ప్రధానకూడళ్లలో ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో మహానంది మండల టిడిపి అధ్యక్షుడు ఉల్లిమధు,మండల కార్యవాహ్ అడ్డగాళ్ల చంద్రుడు,ప్రముఖులు కనుమర్లపూడి రామయ్య,గద్వాల రామకృష్ణుడు,సంజీవ,దినేష్ పాల్గొన్నారు.





## పర్యాటకం, అడ్వెంచర్ స్పిరిట్

# జాతీయ సమైక్యత యూత్ హాస్టల్స్ లక్ష్యం

**పర్యాటకం, అడ్వెంచర్ స్పిరిట్, జాతీయ సమైక్యత యూత్ హాస్టల్స్ లక్ష్యం...**
**లిభీమవరంలో యూత్ హాస్టల్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా భీమవరం యూనిట్ 35వ వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే అంజిబాబు....**

డిసెంబర్ 15 , (రిపబ్లిక్ న్యూస్):

పర్యాటకం, అడ్వెంచర్ స్పిరిట్, జాతీయ సమైక్యత, విద్య ఆరోగ్యం ప్రోత్సహించడం, పరిమిత మార్గాల్లో మిలియన్ల మంది యువతకు వారి ప్రయాణ సమయంలో సరసమైన ధరలకు స్థిరమైన ప్రాతిపదికతో సాహసలు చేయించడం యూత్ హాస్టల్స్ లక్ష్యమని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ భీమవరం ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం త్యాగరాజ భవనంలో యూత్ హాస్టల్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా భీమవరం యూనిట్ 35వ వార్షికోత్సవ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే అంజిబాబు ప్రారంభించి మాట్లాడారు. సామాజిక, అభివృద్ధి సమస్యలపై యువతలో అవగాహన పెంపొందించడం యూత్ హాస్టల్స్ ప్రత్యేకత అని, యువతలో పట్టుదల, ఆత్మ విశ్వాసం పెరగటానికి, విద్య జీవన నైపుణ్యాలు పెరగటానికి యూత్ హాస్టల్స్ చేస్తున్న సేవలు అమోఘామని అన్నారు. మంచి కార్యక్రమాలు చేయుట ద్వారా యూత్ హాస్టల్స్ భీమవరం యూనిట్ దక్షణ భారత దేశంలో 2వ అతి పెద్ద యూనిట్ గా గుర్తింపు తెచ్చుకుందని అన్నారు. యూత్ హాస్టల్స్ జాతీయ చైర్మన్ మనోజ్ జోహిరి, నేషనల్ వైస్ చైర్మన్ రబీ శంకర్ పాల్ మాట్లాడుతూ దక్షణ భారతదేశంలో 2వ అతి పెద్ద యూనిట్ గా భీమవరం యూనిట్ గుర్తింపు తెచ్చుకోవడం గొప్ప విశేషమని, మొదటి స్థానంలోకి రావడానికి మరింత ప్రయత్నం చేయాలని అన్నారు. అనంతరం 10 రాష్ట్రాలు మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు, తెలంగాణ, పశ్చిమ బెంగాల్, మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్ ల నుంచి విచ్చేసిన 100 మంది యూత్ హాస్టల్స్ ప్రముఖులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో యూత్ హాస్టల్స్ చైర్మన్ డా వివి సోమరాజు, మాట్లపూడి సత్యనారాయణ, భీమవరం



అధ్యక్షులు చిలుకూరి నరసింహరాజు, కన్వీనర్ గన్నాబత్తుల శ్రీనివాస్, కార్యదర్శి నందమూరి రాజేష్, బోండా శ్రీరామ్, పాండు రంగారావు, అరేటీ సత్యనారాయణ, చెరుకువాడ రంగసాయి, జనపాటి మధుసుధన్ రావు, మల్లినీడి తిరుమలరావు, ఉమా మహేశ్వరరావు, తాళ్లపూడగాంధీ, చీమల రవిపాల్, ఎవి సత్యనారాయణ, నరవ ప్రకాష్ రావు, సుభద్ర, కర్రెడ్డి సత్యనారాయణ, వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

# మహానందిలో కొనసాగుతున్న భక్తజన సందడి





మహానంది, డిసెంబర్ 15 , (రిపబ్లిక్ న్యూస్):

శనివారం,ఆదివారం వీకెండ్ కావడంతో మహానంది ఆలయంలో భక్తుల సందడి నెలకొంది. రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక, మహారాష్ట్ర, తదితర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు ఆలయానికి చేరుకుని శ్రీ కామేశ్వరీ దేవి, శ్రీ మహానందీశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. ఉదయం స్వామి, అమ్మవారికి మహా రుద్రాభిషేకం, కుంకుమార్చన, అష్టవిధ మహా మంగళ హారతులు నిర్వహించారు. ఆలయానికి వచ్చిన భక్తులు కోనేరుల్లో పుణ్య స్నానాలు ఆచరించిచ్చారు